# లార్డ్ ఆఫ్ లైఫ్ మినిస్ట్రీస్

పోస్ట్ బాక్స్ నెం. 2007, ఫైర్ ఫాక్స్. వి.ఏ. 22031.

## ఉప్పు (salt) (part 2 of 2)

జాయిసీ మోరిస్ By Joyce Morris 18/02/2007

మా నోటనుండి వచ్చే మాటలు ప్రజల యెద్దకు వెళ్లి వారిని భద్రపరుస్తున్నాయి. కొన్నిసార్లు మా సంభాషణ అగ్నిని తీసుకు వస్తుంది. కొన్నిసార్లు మా మాటలు ప్రజలను నరకములో ఉంచినట్లుగా చేస్తాయి. ఇది ఆసక్తికరంగా లేదా? మేము అని నేను చెప్తున్నప్పుడు, మా ద్వారా పని జరిగిస్తున్న క్రీస్తును గురించి నేను మాట్లాడుచున్నాను! కొంతమందిని ఆయన నరకములో ఉంచుతాడు, మరికొంతమందిని నరకములోనుండి బయటకు తీసుకు వస్తాడు. నరకము అనగా శుద్ధి చేసే అగ్ని. మరొకసారి రోమా 11: 36 చదివినట్లయితే **"ఆయన మూలముననుఆయన ద్వారాను ఆయన నిమిత్తమును సమస్తమును కలిగియున్నవి. యుగయుగముల వరకు ఆయనకు మహిమ కలుగునుగాక. ఆమేన్.''** 'ఆయన ద్వారా' అనేది నాశనము చేయబడకుండునట్లు భద్రపరచబడే సమయం. ఇది చాలా నరకాలను అనుభవించే సమయం, ఈ సమయంలోనే శుద్ధి చేయబడి ఆయన స్వారూప్యంలోనికి మార్చబడతాము! హెబ్రీయులకు వ్రాసిన పత్రిక 5:8 లో ఈ విధంగా ఉంది " **ఆయన, కుమారు డైయుండియు తాను పొందిన శ్రమల వలన విధేయతను నేర్చుకొనెను''.** యేసుక్రీస్తు కూడా చాలా నరకాల గుండా నడవ వలసి వచ్చింది. **" మరియు ఆయన సంపూర్ణ సిద్ధి పొందినవాడై, మెల్కీసెదెకు యొక్క క్రమములో చేరిన ప్రధానయాజకుడని దేవునిచేత పిలువబడి, తనకు విధేయులైన వారికందరికిని నిత్య రక్షణకు కారకుడాయెను''.** (హెబ్రీ 5: 9-10).

ఉప్పు పరిశుభ్రపరుస్తుంది అని గమనించండి. 2 రాజులు 2: 20 యాంప్లిఫైడ్ బైబిలులో ఈ విధంగా ఉంది. **" అతడు- క్రొత్త పాత్రలో ఉప్పు వేసి నా యొద్దకు తీసుకు రండి ....'' (దేవుని యెక్క శుద్ధి చేసే శక్తికి సాదృశ్యంగా ఉంది)** ఎలీషా నీటిని శుభ్రపరచడానికి ఉప్పును వేశాడు ఎందుకంటే ఆ సమయంలో ఆ నీరు త్రాగుటకు యోగ్యముగా లేదు. యెషయా 66:22-24 వరకు యాంప్లిఫైడ్ బైబిలులో ఈ విధంగా ఉంది, **"నేను సృజింపబోవు క్రొత్త ఆకాశమును క్రొత్తభూమియు లయము కాక నా సన్నిధిని నిలుచునట్లు నీ సంతతియు నీ నామమును నిలిచియుండును ఇదే యెహోవా వాక్కు. ప్రతి అమావాస్య దినమునను ప్రతి విశ్రాంతి దినమునను నా సన్నిధిని మ్రొక్కుటకై సమస్త శరీరులు వచ్చెదరు అని యెహోవా సెలవిచ్చుచున్నాడు. వారు పోయి నామీద తిరుగుబాటు చేసినవారి కళేబరములను తేరి చూచెదరు వాటి పురుగు చావదు వాటి అగ్ని ఆరిపోదు అవి సమస్తశరీరులకు హేయముగా ఉండును''. "... వాటి పురుగు చావదు..."** అనగా వారిని అగ్నిలో ఉంచి భద్రపరచబడే వరకు వారి లోకసంబంధమైన మనసు చావదు అని అర్ధము. మరల .... **"వాటి పురుగు చావదు, వాటి అగ్ని ఆరిపోదు అవి సమస్త శరీరులకు హేయముగా ఉండును''** ఇది మరొక విధంగా పనిచేస్తున్నటువంటి

మనసుకు ఉదాహరణగా ఉంది. నేను ఏమి చెప్పుచున్నానో మీకు అర్థం అవుతుందా?వారి పాపము చావడం లేదు. శరీరములో ఉన్నప్పుడు వారు చేసిన పాపములు పాపపు క్రియలు వారికి తెలిసేయున్నవి, వారు చేసిన క్రియలకు ఫలితమును కూడా వారు ఎరిగియున్నారు. లేఖనాలను చూడండి, మీ కొరకు వాటిని ధ్యానము చెయ్యండి.

ఆదికాండము 14 :3 లో యాంప్లిఫైడ్ బైబిలు ఈ విధముగా చెప్తుంది "....**ఉప్పు సముద్రమైన సిద్దీము లోయ.** " **ఇది నరకము! ఇది మనుష్య వర్గము!** క్రీస్తు ఫలాలను ఫలించలేని ప్రజలు వీరు. మనస్సాక్షిని కోల్పోయారు. వారు పాపము, అక్రమములో ఉండి ప్రభువును యెరుగని వారుగా ఉన్నారు. వారు పూర్తిగా ఇంద్రియ జ్ఞానమునకు లోబడి జీవిస్తున్నారు కాని వారు దేవుని జ్ఞానము విషయములో చచ్చిన వారుగా ఉన్నారు. ప్రసంగి 9:5-6 లో ఈ విధంగా ఉంది, **" అయితే చచ్చిన వారు యేమియు యెరుగరు; వారి పేరు మరువబడి యున్నది, వారికిక ఏ లాభము కలుగదు. వారిక ప్రేమింపరు, పగపెట్టుకొనరు, అసూయపడరు, సూర్యుని క్రింద జరుగు వాటిలో దేని యందును వారికిక నెప్పటికిని వంతు లేదు."** కొన్ని మినిస్ట్రీస్ వారు చనిపోయిన వారికి ఇక యేమీయు తెలియదు అంటారు. అలా అయితే లూకా సువార్త 16 వ అధ్యాయములో చెప్పబడిన ధనవంతుని సంగతేమిటి? లూకా 16:22-24 **"ఆ దరిద్రుడు చనిపోయి దేవదూతల చేత అబ్రాహాము రొమ్మున (ఆనుకొనుటకు) కొనిపోబడెను. ధనవంతుడు కూడా చనిపోయి పాతిపెట్టబడెను. అప్పుడతడు పాతాళములో బాధపడుచు, కన్నులెత్తి దూరమునుండి అబ్రాహామును అతని రొమ్మున (ఆనుకొనియున్న) లాజరును చూచి, తండ్రివైన అబ్రాహామా, నాయందు కనికరపడి, తన వ్రేలి కొనను నీళ్లలోముంచి నా నాలుకను చల్లార్చుటకు లాజరును పంపుము; నేను ఈ అగ్ని జ్వాలలో యాతన పడుచున్నానని కేకలు వేసి చెప్పెను"**

అతనికి అక్కడ యేమి జరుగుతుందో తెలుసు, మరొక ప్రక్క అతని అన్నదమ్ములను హెచ్చరించుటకు భూలోకమునకు లాజరును పంపించమని అబ్రాహామును వేడుకొంటున్నాడు.

దేవుని దగ్గరకు వచ్చే ముందు మనము కూడా లోకానుసారముగా నడచిన వారమే. మనస్సాక్షి విషయంలో చనిపోయిన వారమే ఎందుకంటే ఆత్మీయమైన జ్ఞానము లేదుకాబట్టి. **"చనిపోయినవారికి యేమియు తెలియదు"** అనగా దేవునియొక్క ఆత్మ సంబంధమైన విషయాలు వారికి తెలియదు. ఇది అందరికి (దేవుని రక్షకునిగా అంగీకరించిన వారికి, అంగీకరించని వారికి) వర్తిస్తుంది. ఆదికాండము 14 వ అధ్యాయానికి తిరిగి వెళ్లినట్లయితే 1నుండి 3 వచనాలలో ఈ విధంగా ఉంది,**"షీనారు రాజైన అమ్రాపేలు, ఎల్లాసరు రాజైన అర్యోకు, ఏలాము రాజైన కదొర్లాయోమెరు, గోయీయుల రాజైన తిదాలు అనువారి దినములలో వారు సొదొమ రాజైన బెరాతోను, గొమొఱ్ఱా రాజైన బిర్షాతోను, అద్మా రాజైన షినాబుతోను, సెబోయీయుల రాజైన షెమేబెరుతోను, సోయరను బెలరాజుతోను యుద్ధము చేసిరి. వీరందరు ఉప్పు సముద్రమైన సిద్దీము లోయలో ఏకముగా కూడి"** మీరు ఈ అధ్యాయమును చదువుచున్నప్పుడు ఇక్కడ చదవబడిన రాజులు, వారి సైన్యము 14 సంవత్సరాల కంటె ఎక్కువగా ఈ ఉప్పు సముద్రములో యుద్ధము చేశారు అనే విషయాన్ని మీరు తెలుసుకుంటారు. రాజులతో సహా ఇక్కడ చాలా మంది చంపబడ్డారు. అదేమిటో ఊహించగలరా? వారు

భద్రపరచబడ్డారు. అది మంచి విషయం కాదా? దేవుడు వారిని మరొక దినమునకు భద్రపరచాడు.

ద్వితీయోపదేశకాండము 32: 39 లో ఈ విధంగా ఉంది, **"ఇదిగో నేను నేనే దేవుడను నేను తప్ప వేరొక దేవుడు లేడు మృతి నొందించు వాడను బ్రతికించువాడను నేనే గాయపరచువాడను స్వస్థపరచువాడను నేనే నా చేతిలో నుండి విడిపించువాడెవడును లేడు".** ఇక్కడ దేవుడు మాట్లాడేది ఏమిటి అంటే చంపువాడును బ్రతికించు వాడును ఆయనే. అనగా ఆదికాండము 14 వ అధ్యాయములో పడిపోయిన రాజులను, సైనికులను ఆయన తిరిగి బ్రతికించబోతున్నాడు. ఆయన ఉప్పుతో వారిని భద్రపరచి తిరిగి బ్రతికించ బోతున్నాడు. ఎంత గొప్ప దేవుడు? నేను చాలా ప్రోత్సాహపరచబడ్డాను. నేను ప్రభువుతో చెప్పాను, ప్రభువా నీవు అత్యధికమైన వాడవు!

"సిద్దీమ్" అనే మాటకు అర్థము చూచినట్లయితే సేద్యము చేయు నేల; వ్యాపించుట; విరగగొట్టబడిన నేల; పల్లపు నేలలు; కష్టమైన మార్గము; తెరువబడిన దేశము. శతాబ్దాలుగా ఈ సిద్దీము లోయలో చంపబడిన ప్రజల పాలములు దున్నబడ్డాయి, అయినా వారు దేవుని యొద్దకు రాలేదు, మరి యెన్నటికి రారు. 1 కొరింథీ 15:50 లో ఈ విధంగా ఉంది, **"సహోదరులారా , నేను చెప్పునది యేమనగా రక్తమాంసములు దేవుని రాజ్యమును స్వతంత్రించు కొననేరవు; క్షయత అక్షయతను స్వతంత్రి ంచుకొనదు".** యెహోషువ 1 వ అధ్యాయము చూచినట్లయితే దేవుడు యెహోషువ మరియు ఇశ్రాయేలీ యులను కానాను దేశమును స్వతంత్రించుకొనడానికి సిద్ధపరచినట్లుగా చూస్తాము. రూబేనీయులకు, గాదీయులకును మనష్షే అర్థ గోత్రపు వారికిని యెహోషువ ఈ విధంగా చెప్తాడు, యొర్దాను అవతల మోషే మీకిచ్చెదనని వాగ్దానము చేసిన దేశములో మీ భార్యలు, మీ పిల్లలు, మీ పశువుల మందలు నివసింపవచ్చును, అయితే దానికి ముందుగా పరాక్రమవంతులును శూరులనైన మీరందరు యుద్ధ సన్నద్ధులై మీ సహోదరులకును విశ్రాంతి దయచేయువరకు, మీరును సహాయము చేయవలెను. అప్పుడు మోషే మీ కిచ్చిన మీ స్వాస్థ్యమైన దేశమును మీరు తిరిగి వచ్చి దాని స్వాధీన పరచుకొందురు. 15 వ వచనము ఆయన ఇలా చెప్తున్నాడు, **"నది దాటి, యెహోవా మీకు దయచేసినట్లు మీ సహోదరులకును విశ్రాంతి దయచేయు వరకు, అనగా మీ దేవుడైన యెహోవా వారికిచ్చు దేశమును స్వాధీనపరచుకొనువరకు మీరును సహాయము చేయ వలెను. అప్పుడు తూర్పున యొర్దాను ఇవతల యెహోవా సేవకుడైన మోషే మీకిచ్చిన మీ స్వాస్థ్యమైన దేశమునకు మీరు తిరిగి వచ్చి దాని స్వాధీనపరచు కొందురు".** ఒక ప్రక్క మీరు యుద్ధము చేసి దానిలో విజయము పొందిన తరువాత మరొక ప్రక్క మీరు మీ స్వాస్థ్యమైన దేశమును స్వతంత్రించు కొనవచ్చును అని ఆయన చెప్పియున్నాడు.

మీరే ఆ భూమియై యున్నారు అని అర్థం చేసుకోండి; ఆయనే ఆ భూమిని దున్నుతాడు ఎందుకనగా ఆయన విత్తనము దున్నబడిన మంచి నేలలో వేరు కలిగి లోతుకు నాటబడి విస్తరించి మీ నుండి క్రీస్తు ఫలాలను ఫలించాలని ఆయన మీ నేలను దున్నేవాడుగా ఉన్నాడు!

ద్వితీయోపదేశకాండము 29:23 లో దేవుని నిబంధనను మరచిపోయి దేవుని ఆజ్ఞలకు విధేయత చూపని ఇశ్రాయేలీయులు మరియు మిగిలిన వారందరికి సాదృశ్యంగా ఈ సిద్దీము లోయ వివరించబడింది. **"వారు, యెహోవా కోపోద్రేకము చేత నశింపజేసిన**

**సొదొమ గొమొఱ్ఱా ఆద్మా సబోయీముల వలె ఆ సమస్త దేశమును గంధకము చేతను ఉప్పు చేతను చెడిపోయి, విత్తబడకయు దానిలో ఏదియు బుట్టకయు దానిలో ఏ కూరయు మొలవకయు ఉండుట చూచి”** ఆ సమయంలో దేవుడు మోషే ద్వారా ఇశ్రాయేలీయులతో పాత నిబంధన గురించి మాట్లాడు చున్నాడు అని నేను అర్థం చేసుకున్నాను. యేసుక్రీస్తు ‘ఉప్పు’ అయి ఉన్నాడు! మనుష్యులందరి కొరకు ఆయన రక్తాన్ని చిందించి సిలువమీద మరణించాడని మనకు తెలుసు. ఆయన రక్తము మనుష్యులందరికి ఆశ్రయమై ఉంది (యూదులకు అన్యులకు కూడా). ద్వితీయో పదేశకాండము 29 వ అధ్యాయము 9నుండి 15 వ వచనమువరకు చూచినట్లయితే ఇదే విషయాన్ని దేవుడు చెప్తున్నాడు, **“కాబట్టి మీరు చేయున దంతయు చక్కగా జరుగునట్లు ఈ నిబంధన వాక్యములను అనుసరించి నడుచుకొనవలెను. నీ దేవుడైన యెహోవా నీతో చెప్పిన ప్రకారము గాను నీ పితరులైన అబ్రాహాము ఇస్సాకు యాకోబులతో ప్రమాణ ము చేసిన ప్రకారముగాను, నేడు నిన్ను తనకు స్వజనముగా నియమించు కొని తానే నీకు దేవుడైయుండు నట్లు నీ దేవుడనైన యెహోవా నేడు నీకు నియమించు చున్న నీ దేవుడైన యెహోవా నిబంధన లోను ఆయన ప్రమాణ ము చేసినదానిలోను నీవు పాలుపొం దుటకై ఇశ్రాయేలీ యులలో ప్రతివా డు, అనగా మీలో ముఖ్యులేమి, మీ గోత్రపువారేమి మీ పెద్దలేమి, మీ నాయకులేమి మీ పిల్లలేమి, మీ భార్యలేమి, నీ పాళెములోనున్న పరదేశులేమి, నీ కట్టెలను నరుకువారు మొదలుకొని నీళ్లు తోడువారివరకును మీరం దరు నేడు మీ దేవుడైన యెహోవా సన్నిధిని నిలిచియున్నారు. నేను మీతో మాత్రముకాదు, ఇక్కడ మనతో కూడను ఉండి, నేడు మన దేవుడైన యెహోవా సన్నిధిని నిలుచుచున్నవారితోను ఇక్కడ నేడు మనతో కూడ నుండని వారితోను ఈ నిబధనను ప్రమాణ మును చేయుచున్నాను”.**

మోషే ద్వారా ఇవ్వబడిన నిబంధన అదేవిధంగా యేసుక్రీస్తు రక్తము ద్వారా ఇవ్వబడిన క్రొత్త నిబంధన యూదులకు మాత్రమే ఇవ్వబడినవి అన్యులకు కాదు అని పేతురు కూడా విశ్వసించాడు. అపొస్తలుల కార్యములు 10 వ అధ్యాయములో ఈ విషయమై దేవునితో వాదించాడు. అపొస్తలుల కార్యములు 10: 11-16 వరకు మరియు 11 వ అధ్యాయము చదవండి.

పేతురు దేవుని ఉద్దేశ్యాన్ని తెలుసుకోవడానికి, అసలు దేవుని రాజ్య సువార్తను ఎవరికి ప్రకటించాలి అనే విషయాన్ని స్పష్టముగా తెలుసు కొనుటకు ప్రార్థన చేయుటకై మిద్దెమీదికి వెళ్లవలసి వచ్చింది. ‘మిద్దె’ అనేది “క్రీస్తు మనసు” కు సాదృశ్యంగా ఉంది. దేవుని విషయమైన సరియైన అవగాహన పొందుకోవాలంటే దేవుని ఆత్మ నింపుదలలోనికి వెళ్లవలసిందే. పేతురు ప్రార్థన చేయుచుండగా అతడు పరవ శుడయ్యెను ( అనగా దేవుడు పేతురుకు ఒక దర్శనాన్ని చూపించాడు). అపొస్తలుల కార్యములు 10: 9-16 వరకు ఈ విధంగా ఉంది, **“ మరునాడు వారు ప్రయాణమైపోయి పట్టణమునకు సమీపించి నప్పుడు పగలు ఇంచుమించు పండ్రెండు గంటలకు పేతురు ప్రార్థనచేయుటకు మిద్దెమీది కెక్కెను. అతడు మిక్కిలి ఆకలిగొని భోజనము చేయ గోరెను; ఇంటివారు సిద్ధము చేయుచుండగా అతడు పరవశుడై ఆకాశము తెరవబ డుటయు, నాలుగు చెంగులు పట్టి దింపబడిన పెద్ద దుప్పటి వంటి యొకవిధమైన పాత్ర భూమిమీదికి దిగివచ్చుటయు చూచెను. అందులో భూమి యందుండు సకల విధము లైన చతుష్పాద జంతు**

**వులును, ప్రాకు పురుగులును, ఆకాశపక్షులును ఉండెను. అప్పుడు - పేతురూ, నీవు లేచి చంపుకొని తినుమని ఒక శబ్దమతనికి వినబడెను. అయితే పేతురు -వద్దు ప్రభువా, నిషిద్ధమైనది, అపవిత్రమైనది ఏదైనను నేనెన్నడును తిన లేదని చెప్పగా - దేవుడు పవిత్రము చేసినవాటిని నీవు నిషిద్ధమైన వాటిగా ఎంచవద్దని మరల రెండవ మారు ఆ శబ్దము అతనికి వినబడెను''.**

“నేను పవిత్రము చేసిన దేనినైనను (లేదా ఎవరినైనను) అపవిత్రము అని పిలువవద్దు''. ఈ విధమైన మార్పు రావడానికి ఎంతకాలము పడుతుందో నాకు తెలియదు గాని దేవుడు మాత్రము వారిని ‘పవిత్రము’గానే చూస్తున్నాడు. నేను యేమి చెప్తున్నానో మీకు అర్థం అవుతుందా? “ ఎవ్వరిని కూడా అపవిత్రము అని పిలువవద్దు'' ఈ వాక్యభాగాన్ని దేవుడు నా దృష్టికి తీసుకువచ్చాడు. మనుష్యులందరి కొరకు ఆయన చూపిన ప్రేమ, సిలువలో ఆయన చేసిన కార్యమును తలంచండి. మనము గ్రహించగలిగి నంతకంటె ఎక్కువగా ఆయన మనకొరకు చేశాడు. ఆయన మనకొరకు సిలువలో వ్రేలాడి ప్రతి వ్యక్తిని శుద్ధి చేయడానికి ఆయన రక్తాన్ని చిందించాడు. ఆయనను నమ్మిన వారిని నమ్మని వారిని కూడా ఆయన సమయము కొరకు వారిని భద్రపరచాడు!

రోమా 8:19 లో ఈ విధంగా ఉంది, దేవుని కుమారుల ప్రత్యక్షత కొరకు సృష్టి యావత్తు మూలుగుచు కనిపెట్టుచున్నది. దేవుడు మంచివాడు కాదా? సాధారణ జ్ఞానముతో నీవు దీనిని అర్థం చేసుకోలేవు.

నేను బాప్టిస్టు సిద్ధాంతాలను బోధించాను. 20 సంవత్సరాలు ఆ సిద్ధాంతాలలోనే ఉన్నాను. దేవుడు మొదటి సారిగా “దేవుని రాజ్య సువార్త”, “దేవుని కుమారుల''ను గురించిన సత్యాన్ని నాకు తెలియచేయుటం మొదలుపెట్టి, తరువాత “సమాధానము”ను గురించి వివరించాడు. “లేదు” నేను దీనిని అంగీకరించను'' అని గట్టిగా అరచి చెప్పాను''. దేవుడు నాకు ఏమి తెలియచేస్తున్నాడో దానినుండి పారిపోవడానికి ప్రయత్నించాను. కాని తరువాత నా పూర్ణహృదయంతో దేవుని జాగ్రత్తగా వెదికాను, ఆయన మరి యెక్కువ విషయాలను నాకు తెలియజేయడం మొదలుపెట్టాడు. తరతరాలుగా సంఘాలు బోధిస్తున్న సిద్ధాంతాలు, ఆచారాలనుండి కొంతమందిని బయటకు లాగి వారిని ఆత్మలో అభివృద్ధి చేయడానికి దేవుడు ప్రయత్నిస్తున్నాడు. దేవునికి సంబంధించని విషయాలకు మనము దూరముగా ఉండాలి. యోహాను సువార్త 14:26 లో చెప్పబడిన ట్లుగా పరిశుద్ధాత్మ ద్వారా ఆయన మనకు బోధిస్తున్నాడు. ‘‘.....**ఆదరణకర్త, అనగా తండ్రి నా నామమున పంపబోవు పరిశుద్ధాత్మ సమస్తమును మీకు బోధించి నేను మీతో చెప్పిన సంగతులన్నిటిని** (భూతకాలము) **మీకు జ్ఞాపకము చేయును''.** నీవు ఈ భూమిమీదికి వచ్చే ముందే దేవుడు ఈ విషయాలన్నీ నీకు చెప్పియున్నాడు, కాని నీవు వాటిని మరచిపోయావు! అందుచేతనే వాక్యము చెప్తుంది, “ **పరిశుద్ధాత్మ నేను మీతో చెప్పిన సంగతులన్నిటిని మీకు జ్ఞాపకము చేయును''.**

దేవుడు ఆయన ఉద్దేశ్యాన్ని ఆయన ప్రణాళికను మనకు యిచ్చియున్నాడు. భూమికి పునాది వేయకముందే ఆయన మనకు రక్షణను అనుగ్రహించి యున్నాడు. ఎఫెసీయులకు 1: 3-10 వరకు ఈ విధంగా ఉంది, **“ మన ప్రభువైన యేసు క్రీస్తుయొక్క తండ్రియగు దేవుడు స్తుతింపబడును గాక. ఆయన క్రీస్తునందు పరలోక విషయములలో ఆత్మసంబంధమైన ప్రతి ఆశీర్వాదమును మనకనుగ్రహించెను. ఎట్లనగా తన ప్రియునియందు తాను**

**ఉచితముగా మనకను గ్రహించిన తన కృపామహిమకు కీర్తి కలుగునట్లు, తన చిత్త ప్రకారమైన దయాసంకల్పము చొప్పున, యేసుక్రీస్తు ద్వారా తనకు కుమారులనుగా స్వీకరించుటకై, మనలను ముందుగా తన కోసము నిర్ణయించుకొని, మనము తన యెదుట పరిశుద్ధులమును నిర్దోషులమునై యుండవలెనని జగత్తు పునాది వేయబడక మునుపే, ప్రేమచేత ఆయన క్రీస్తులో మనలను ఏర్పరచుకొనెను. దేవుని కృపామహదైశ్వర్యమునుబట్టి ఆ ప్రియుని యందు ఆయన రక్తము వలన మనకు విమోచనము, అనగా మన అపరాధములకు క్షమాపణ మనకు కలిగియున్నది. కాలము సంపూర్ణమైనప్పుడు జరుగవలసిన యేర్పాటునుబట్టి, ఆయన తన దయాసంకల్పము చొప్పున తన చిత్తమును గూర్చిన మర్మమును మనకు తెలియజేసి, మనకు సంపూర్ణమైన జ్ఞానవివేచన కలుగుటకు, ఆ కృపను మనయెడల విస్తరింపజేసెను. ఈ సంకల్పమునుబట్టి ఆయన పరలోకములో ఉన్నవేగాని, భూమిమీద ఉన్నవే గాని, సమస్తమును క్రీస్తునందు ఏకముగా సమకూర్చవలెనని తనలోతాను నిర్ణయించు కొనెను".**

మీ మనసును తెరవడానికి ఇది చాలు. మీలో ప్రతి ఒక్కరితోను ఆయన ఉన్నాడు. ఇక్కడికి రావడానికి ముందు మీరు ఆత్మయై యున్నారు. ఆయన ఉద్దేశ్యము, ప్రణాళిక, రక్షణ మీకిచ్చియున్నాడు. నీవు అర్థం చేసుకున్నావు, కాని దానిని మరచిపోయావు. తండ్రి నుండి దూరముగా వెళ్లిపోయిన తప్పిపోయిన కుమారునివలె నీవు ఉన్నావు. నీవు లోకములోనికి వెళ్లిపోయి నీకున్న వారసత్వపు హక్కును వ్యర్థం చేసుకున్నావు; తరువాత పందుల దగ్గరికి వెళ్లి వాటి ఆహారాన్ని తిన్నావు. పందులు లోకానుసారమైన వ్యక్తికి సాదృశ్యంగా ఉన్నాయి. యేసుక్రీస్తు పరిసయ్యులను, సద్దూకయ్యులను పందులు, కుక్కలు, వేషదారులు, సర్పసంతానము అని పిలిచాడు, ఎందుకనగా వారు లోకసంబంధమైన ఆచారాలు సిద్ధాంతాలతో నిండియున్నారు.

మన మనసులను చుట్టుకొనియున్న ఆచారాలు, సిద్ధాంతాలు అనే కలుపు మొక్కలను ఆయన తీయడం మొదలు పెట్టి క్రమంగా వాటినన్నిటిని తీసివేస్తాడు. చిన్న కాంతి ప్రకాశాన్ని నీ తలలో ఉంచి అన్ని విషయాలు నీకు జ్ఞాపకమునకు వచ్చునట్లుగా ఆయన చేస్తాడు, వెంటనే నీవు అంటావు, " ఓ అది నాకు తెలుసు" ఔను, నీవు చేశావు, కాని ఒక సమయంలో నీవు మరచిపోయావు. నీవు ఎవరివో, ఆయనలో నీవు పిలువబడిన పిలుపుయొక్క ఉద్దేశ్యము గురించి ఆయన నీతో మాట్లాడిన సంగతులను నీకు జ్ఞాపకములోనికి తెచ్చి, అన్ని విషయాలను ( దేవుని రాజ్య మర్మములను) నీకు బోధించి నిన్ను మేల్కొలపడానికి దేవునికి సమయం ఉంది.

ఈ విషయాలు నేను మొదటి సారిగా విన్నప్పుడు "కాదు" అని నా మనసు చెప్పింది, కాని నా ఆత్మ "ఔను" అని చెప్పింది! ఎందుకనగా క్రీస్తే నా ఆత్మయై యున్నాడు. గతంలో నేను నేర్చుకున్న బోధలను బట్టి నా మనసు కాదు అని చెప్పింది, కాని నా ఆత్మ ( క్రీస్తు) నేను ఆయనలో యేమైయున్నానో అనే విషయాన్ని జ్ఞాపకములోనికి తెచ్చింది! మనము తండ్రిలో ఐఖ్యమైయున్నాము.

దేవుడు నిన్ను ఆయనకొరకు ప్రత్యేక పరుస్తున్నప్పుడు నమ్మకముగా ఆయనను వెంబడిస్తూ,ఈ లోకములో నీకు ప్రాముఖ్యమైన వాటికంటె ఎక్కువగా "ఆయన"ను వెదకాలి. నేను మీకు గ్యారంటీ ఇస్తున్నాను, ఇలా గనుక మీరు చేసినట్లయితే దేవుడు మీకు చాలా విషయాలను తెలియచేస్తాడు. కొంచెం

కొంచెంగా సమస్యలను నీ యెదుట ఉంచుతాడు. దేవుడు ఈ విధంగా చేసినప్పుడు ఇది మానవుల వలన కలిగినది కాదు, దేవునినోటనుండే నాయొద్దకు వచ్చింది అని నీవు తెలుసు కుంటావు. ద్వితీయోపదేశకాండము 8:3 ఈ విధంగా చెప్తుంది, **"ఆహారము వలననే గాక యెహోవా సెలవిచ్చిన ప్రతి మాటవలన నరులు బ్రతుకుదురని నీకు తెలియజేయుటకు ఆయన నిన్ను అణచి నీకు ఆకలి కలుగజేసి, నీవేగాని నీ పితరులేగాని యెన్నడెరుగని మన్నాతో నిన్ను పోషించెను".** దేవుని నోటనుండి నేరుగా నీ యొద్దకు వచ్చినప్పుడు దానిని ఎవ్వరూ నీ యొద్దనుండి తీసివేయలేరు. 1 కొరింథీ 8:1-2 వచనాలు ఈ విధంగా చెప్తున్నాయి ,**"మనమందరము జ్ఞానము గలవారమని యెరుగుదుము. జ్ఞానము ఉప్పొంగ జేయును గాని ప్రేమ క్షేమాభివృద్ధి కలుగజేయును. ఒకడు తనకేమైనను తెలియునను కొనియుంటే తాను తెలుసుకొనవలసినట్టు ఇంకను యేమియు తెలుసుకొనిన వాడు కాడు".** కొంతమంది ప్రజలు ఇతరుల యొద్దనుండి నేర్చుకొన్న జ్ఞానమును బట్టి అతిశయ పడుతూ ఉంటారు. కాని అది దేవుని వెదికే విషయంలో ఏమాత్రమును ఉపయోగపడదు. దేవునికి సంబంధించని విషయాలు నీలో ఉన్నప్పుడు వాటిని సరిచేయడానికి దేవునికి నీవు అనుమతిని ఇచ్చినట్లయితే దేవుడు నిన్ను సరిచేసి సరియైన దానిని నీకు అనుగ్రహిస్తాడు. అప్పుడు దానిని ఎవ్వరూ నీనుండి వేరు చేయలేరు.

ప్రకటన గ్రంథము 12: 2 లో ఒక స్త్రీ గర్భిణియై ప్రసవ వేదన పడుచుండగా, కనసై యున్న ఆ స్త్రీ కనగానే, ఆమె శిశువును మ్రింగివేయ వలెనని యెఱ్ఱని మహా ఘట సర్పము ఆ స్త్రీ యెదుట నిలుచుండెను. ఆ ఘట సర్పము గురించి ఇంకా ఈ విధంగా ఉంది,**" సర్వలోకమును మోస పుచ్చుచు, అపవాది యనియు సాతాననియు పేరుగల ఆది సర్పమైన ఆ మహాఘట సర్పము " అనియు, "రాత్రింబగళ్లు మన దేవునియెదుట మన సహోదరులమీద నేరము మోపువాడైన అపవాది అనియు"** వ్రాయబడి ఉంది.

సాతాను నీ యొద్దకు వచ్చి నీ మీదికి తన గాలిని ఊదడానికి ప్రయత్నించినప్పుడు నీవు అటు ఇటు ఊగుతూ ఉండవచ్చు. ఈ మహాఘట సర్పము అనుమానము, సిద్ధంతాలు అనే గాలులను ప్రజల ద్వారా నీమీదికి ఊదుతాడు. ప్రకటన గ్రంథము 12: 5-6 వచనాలలో ఈ విధంగా ఉంది,**"సమస్త జనములను ఇనుపదండములతో ఏలనైయున్న యొక మగ శిశువును ఆమె కనగా, ఆమె శిశువు దేవుని యొద్దకును ఆయన సింహాసనమునొద్దకు కొనిపోబడెను. ఆ స్త్రీ అరణ్యమునకు పారిపోయెను; అచ్చట వారు వెయ్యిన్ని రెండువందల అరువది దినములు ఆమెను పోషింప వలెనని దేవుడామెకు ఒక స్థలము సిద్ధపరచి యుంచెను".** సాతాను ఇతరుల మాటల ద్వారా నీ మీదికి తన గాలిని ఊదినప్పుడు ఆ స్త్రీ ( నీ మనసు) అరణ్యమునకు పారిపోయినట్లుగా నిన్ను ఆ గాలి అరణ్యములోనికి తీసుకు వెళుతుంది. ఆయన నీ కిచ్చిన సత్యములో నీవు బలముగా నిలువబడునట్లుగా ఆయన నిన్ను పరీక్షించడానికి సాతానును, అరణ్యాన్ని కూడా వాడుకుంటాడు.

దేవుని నుండి నీవు సత్యాన్ని గ్రహించి నప్పుడు ప్రజలు నిన్ను అబద్దికునిగా చేస్తారు ఎందుకనగా వారికి ఆ సత్యము అర్థం కాలేదు. వారేమి చేస్తున్నారో వారికి తెలియదు. ఇది తెలుసుకున్న మనము వారిని అణచివేయడానికి ప్రయత్నించరాదు. మనము దేవుని సత్యము విషయమై పరీక్షించబడి ఆయనలో బలముగా నిలువబ

డాలంటే వారికి మనము అనుమతినివ్వాలి. దేవుడు ఆయన సత్యాన్ని మనకిచ్చి నప్పుడెల్లా మనము పరీక్షించ బడతాము అని నేను ఖచ్చి తముగా చెప్పుచున్నాను.

నీవు పరిశుద్ధాత్మలో బాప్తిస్మము పొందినప్పుడు, వెంటనే పరీక్షించబడతావు. ఆత్మ వరాన్ని పొందుకున్నప్పుడు పరీక్షించబడతావు. ప్రభువులో ఆత్మీయముగా ఎదుగుచున్న ప్రతి దశలోను నీవు శోధించబడతావు. సహజంగా కూడా ఒక వ్యక్తి స్కూల్ కి వెళ్లబోతున్నప్పుడు అతడు పరీక్షించబడాలని వారు ఆశిస్తారు. నీవు నేర్చుకున్నది నీకు అర్థం అయ్యిందో లేదో అని టీచరు నీకు పరీక్ష పెడుతుంది. ఇది నిజం కాదా?

దేవుడు మనకిచ్చిన సత్యములో మనము బలపడాలని ఆయన మన జీవితంలో శోధనలకు అనుమతినిస్తాడు. వారు మనలను నాశనం చేయడానికి కాదు, ఆయనలో మనలను బలపరచడానికి మాత్రమే.

ద్వితీయోపదేశకాండము 29: 18-27 వరకు చదివినట్లయితే దేవుడు తను విడిపించిన ఇశ్రాయేలీయులతో మోషే ద్వారా మాట్లాడుచున్నాడు. తనకు అవిధేయత చూపడానికి వారి మనసులో లేదా మన మనసులో నిర్ణయించుకున్నట్లయితే ఏమి జరుగుతుందో హెచ్చరిస్తున్నాడు. 20, 21 వచనాలలో ఈ విధంగా ఉంది, **"అయితే యెహోవా వానిని క్షమింపనొల్లడు; అట్టివాడు మీలో నుండినయెడల నిశ్చయముగా యెహోవా కోపమును ఓర్వమియు ఆ మనుష్యుని మీద పొగరాజును; ఈ గ్రంథములో వ్రాయబడిన శాపములన్నియు వానికి తగులును. యెహోవా అతని పేరు ఆకాశము క్రింద నుండకుండ తుడిచి వేయును. ఈ ధర్మశాస్త్ర గ్రంథములో వ్రాయబడిన నిబంధన శాపములన్నిటినిబట్టి వానికి కీడు కలుగజేయుటకై యెహోవా ఇశ్రాయేలీయుల గోత్రము లన్నిటిలోనుండి వాని వేరు పరచును".**

"ఆశీర్వాదములు-శాపములు" అనే మా కేసెట్ మీ దగ్గర లేకపోయినట్లయితే మీరు తీసుకుని వినండి. ఈ అంశంమీద మంచి అవగాహనను మీకు కలిగిస్తుంది. ఆత్మానుసారంగా నడచినట్లయితే ఆశార్వాదములో నడుస్తున్నావు. నీ స్వంత బలమును బట్టి నీవు నడచినట్లయితే అది నీకు శాపాన్ని తెస్తుంది. ఈ ధర్మశాస్త్రాన్నే దేవుడు ఇశ్రాయేలీయులకు, వారి వలె నడిచే వారికి ఇవ్వడం జరిగింది.

మతములో ఉన్నవారు శాపము క్రింద ఉన్నారు అనే విషయం కూడా వారు గ్రహించలేని స్థితిలో ఉన్నారు. బాబిలోను పద్ధతి (ధర్మశాస్త్రాన్ని అనుసరించి నడచుట) ప్రజలమీదికి శాపాన్ని తెస్తుంది. చాలా మంది క్రైస్తవులు సరియైన అవగాహన లేక సరియైన మార్గంలో పయనించలేక పోవుచున్నారని నాకు తెలుసు.

ద్వితీయోపదేశకాండము 29వ అధ్యాయమునకు వెళ్లి 21 నుండి 23 వ వచనము వరకు చదివినట్లయితే, (యాంప్లిఫైడ్ బైబిలు) **"ఈ ధర్మశాస్త్ర గ్రంధములో వ్రాయబడిన నిబంధన శాపము లన్నిటిని బట్టి వానికి కీడు కలుగజేయుటకై యెహోవా ఇశ్రాయేలీయుల గోత్రము లన్నిటిలో నుండి వాని వేరుపరచును. కాబట్టి మీ తరువాత పుట్టు మీ సంతతివారును దూరదేశమునుండి వచ్చు పరదేశులును సమస్త జనములును ఆ దేశముయొక్క తెగుళ్లను యెహోవా దానిమీదికి తెప్పించిన సంకటములను చూచి వారు, యెహోవా తన కోపోద్రేకము చేత నశింపజేసిన సొదొమ గొమొఱ్ఱా ఆద్మా సెబోయీములవలె ఆ సమస్త దేశమును గంధకము చేతను ఉప్పుచేతను చెడిపోయి, విత్తబడకయు దానిలో ఏదియు బుట్టకయు దానిలో ఏ కూరయు మొలవకయు ఉండుట చూచి"...**వీరు

ధర్మశాస్త్రము ననుసరించి క్రీస్తు సువార్తకు అవిధేయులైన ప్రజలు, వీరిని దేవుడు గంధకముగాను, ఉప్పుగాను మారుస్తున్నాడు. నిజానికి వారిని ఆ విధంగా చేయడంలో “ఉప్పు”గా మార్చడంలో అర్ధము ఏమిటి అనగా వారిని భద్రపరచడం!

ఇది చాలా ఆశక్తికరంగా ఉండడంతో దీని విషయమై శ్రద్ధ వహించడానికి దేవుడు నన్ను త్వరపరచాడు. క్రీస్తు సువార్తకు అవిధేయులైన ఈ ప్రజలందరు చంపబడ్డారు లేదా ఉప్పుతో భద్రము చేయబడ్డారు. ఎందుకు? ఎందుకనగా తిరిగి ఆయనతోవారిని సమాధాన పరచడానికి, వారిని విడుదల చేయుడానికి(ఆయున సమయంలో) అది దేవుని ఉద్దేశ్యమై (దేవుని ప్రేమ) ఉంది! సొదొమ గొమొఱ్ఱాకు చెందిన అనేకమందిని ప్రభువు విడుదల చేసినట్లుగా.

చాలాకాలం క్రితం, ఒక ఆదివారం నాడు మేము ప్రార్థిస్తూ ఉండగా ఆత్మతో నింపబడినపుడు ఫరో, అతని కుమారుడు, వారితో పాటు మోషే దర్శనమిచ్చారు.“ ఇశ్రాయేలీయులు 400 సంవత్సరాలు బానిసత్వములో ఉన్నారు, మరియు దేవుడు వారిని విడిపించాడు” అనే మాటలను దేవుని నుండి నేను విన్నాను. తరువాత ఫరో ఈ విధంగా చెప్పడం నేను విన్నాను, “ మేము విడుదల పొందడానికి ఎంతకాలము వేచియుండాలి? ఫరో, అతని కుమారుడు, వారితొ ఉన్నవారందరు 4,300 సంవత్సరాలు బానిసత్వములో ఉంచబడి యున్నారు.”

ఆ సమయంలో ఏమి జరుగుతుందో మాకు అర్ధం కాలేదు, నిజానికి ఇది వాక్యములో ఉన్న విషయమే. ఇదివరకు చేసినట్లుగానే మేము ప్రభువుకు విధేయత చూపించినప్పుడు, మోషే మా చేతికి ఒక కర్రను అందించి ఈ విధంగా అన్నాడు, ఈ రోజు కొరకు నేను చాలా కాలం నుండి ఎదురు చూశాను! నేను ఒకసారి ఈ కర్ర ద్వారానే దేవుని పిల్లలైన ఇశ్రాయేలీయులను తరుముకొనస్తూ సముద్రములో ప్రవేశించిన ఫరో సైన్యమునంతటిని నాశనం చేశాను; వారిలో ఒక్కరును మిగలకపోయిరి.” ఆయన మరల ఈ విధంగా చెప్పియున్నాడు, “నేను ఈ రోజు వేరే కర్రను కలిగియున్నాను, ఏలయునగా నేను దేవునిలో వేరే స్థానంలో ఉన్నాను. జాయిసీ, నేను ఇక ధర్మశాస్త్రము క్రింద ఉండడం లేదు. ఈ ప్రజలను విడిపించడానికి గొప్ప అధికారము కలిగి ఒక నూతన క్రమంలో నూతన నిబంధనయై యున్నాను” మరియు ఈ ప్రజలను నేను విడిపిస్తాను. సొదొమ గొమొఱ్ఱ నుండి కొంతమందిని దేవుడు విడుదల చేసినట్లుగానే మరొక సారి దేవుడు వారిని తీసుకురాబోతున్నాడు.

నేను ప్రార్థించిన తరువాత ప్రభువుతో అన్నాను, దేవా నేను ఈ విషయాలను ఇతరులతో పంచుకున్నప్పుడు వారు నన్ను పిచ్చిదానిగా అనుకుంటారేమో? తరువాత ఒక రోజు నేను బైబిలు తెరచినప్పుడు యూదా పత్రిక 1: 5-7 వచనాల దగ్గర నా దృష్టి పడింది. “**ఈ సంగతులన్నియు మీరు ముందటనే యెరిగి యున్నను, నేను మీకు జ్ఞాపకము చేయుగోరుచున్నదేమనగా, ప్రభువు ఐగుప్తులోనుండి ప్రజలను రక్షించినను, వారిలో నమ్మకపోయిన వారిని తరువాత నాశనము చేసెను. మరియు తమ ప్రధానత్వమును నిలువుకొనక, తమ నివాసస్థలమును విడిచిన దేవదూతలను, మహాదినమున జరుగు తీర్పువరకు కటిక చీకటిలో నిత్యపాశములతో ఆయన బంధించి భద్రము చేసెను. ఆ ప్రకారముగానే సొదొమ గొమొఱ్ఱాలును వాటి చుట్టుపట్లనున్న పట్టణములును వీరి వలెనే వ్యభిచారము చేయుచు, వరశరీరానుసారులైనందున నిత్యాగ్ని దండన అనుభవించుచు దృష్టాంతముగా ఉంచబడెను”.** దేవుడు చెప్పాడు, “ఆ మహాదినము వరకు”. ఆయన

అన్నాడు, "జాయిసీ, నీవు ఆ మహాదినమును గురించి ఏమి అనుకుంటున్నావు? ఆ మహది నము తీర్పుదినము! ఆ మహాదినములోనే నీవు ఉన్నావు!"

దేవుడు గొప్పవాడు కాదా? ఆ మహా దినమున విడుదల చేయడానికి ఆయన వారందరిని భద్రపరచాడు!

పౌలు, ఆయన పరిచర్య చేసిన ప్రజలను గురించి నాకు గుర్తుకు వచ్చింది. అపొస్తలుల కార్యములు కార్యములు 17 వ అధ్యాయములో జ్ఞానులు, భక్తిపరులు, విగ్రహారా ధనతో నిండిన ప్రజల యొద్దకు పౌలును తీసుకొని వచ్చారు. ఈప్రజలు వారి జ్ఞానమును బట్టి గర్వపడువారు. కొందరైతే ఈ పౌలు ఏమి చెప్తాడో చూద్దాము అనేవారు, కాని దేవుడు చెప్పిన మాట ఎన్నటికిని వ్యర్ధము కాదు. పౌలును గురించి, అక్కడి పరిస్థితులను గురించి దేవుడు ఇంకా నాతో మాట్లాడుచూ ఉన్నాడు, ఒక రోజు నేను ఆత్మతో నింపబడి ఉన్నప్పుడు పౌలు నాకు దర్శనమిచ్చి యున్నాడు. పౌలుతో పాటుగా అక్కడ వాక్యము ప్రకటించబడిన ప్రజలు తెలియని దేవుని విగ్రహము దగ్గర ఉన్నారు. ఆ తరువాత దేవుడునాతో ఈ విధంగా మాట్లాడి యున్నాడు. "పౌలు ద్వారా వారి హృదయంలో నాటబడిన వాక్యము వ్యర్ధము కాదు. ఈ ప్రజలు క్రీస్తుదగ్గరకు రావడానికి పౌలు ద్వారా చెప్పబడిన వాక్యము కారణమ వుతుంది. షుమారుగా 2000 సంవత్సరాలు వారు భద్రపరచబడి ఉన్నారు, ఇప్పుడు క్రీస్తు సత్యాన్ని అంగీకరించడానికి వారు సిద్ధముగా ఉన్నారు. సత్యము వారిని స్వతంత్రులనుగా చేస్తుంది". దేవుడు పౌలును , పౌలు ద్వారా సువార్త ప్రకటించబడిన ప్రజలను నా యొద్దకు తీసుకు రావడానికి కారణం విడిపించబడే సమయం ఆసన్నమైంది. పౌలు ద్వారా వాక్యము విన్న ప్రజలు విడిపించబడటానికి ఈ సమయం వరకు భద్రపరచబడి ఉన్నారు. పౌలును, ఆయన ద్వారా వాక్యము విన్న ప్రజలను దేవుడు నా మనసులోనికి తీసుకు రావడానికి కారణం నన్ను ప్రోత్సాహపరచడానికి, దేవుడు మన ద్వారా ఇతరులకు చెప్పబడిన వాక్యము నిరర్ధకము కాదు అని నన్ను స్థిరపరచడానికి!

చాలా సంవత్సరాల క్రితం, మేము జైలుకు వెళ్లి వారికి సువార్తను ప్రకటించినప్పుడు వారు వినకపోవడం చూచి నేను చాలా దుఃఖించేదాన్ని. ఒక సారి వారు దేవుని రాజ్యాన్ని గురించి నేర్చుకున్నారు, కాని తరువాత మరల వారు నేర్చుకున్న దానిని విడిచి వెళ్లిపోవడం అనేది నా హృదయాన్ని ముక్కలుగా చేసింది. అయినప్పటికి పౌలు దర్శనము ద్వారా దేవుడు నా కిచ్చిన అనుభవాన్ని బట్టి నేను తెలుసుకున్న దేమిటి అంటే, వారు విన్న వాక్యము చేత వారు భద్ర పరచబడి తండ్రి సమయంలో యెషయా 2: 3-4 వచనముల వరకు చెప్పబడినట్లుగా తిరిగి ఆయన దగ్గరకు వస్తారు. **"..అంత్యదినములలో పర్వతములపైన యెహోవా మందిర పర్వతము పర్వత శిఖరమున స్థిరపరచబడి కొండల కంటె ఎత్తుగా ఎత్తబడును. ప్రవాహము వచ్చినట్టు సమస్త అన్యజనులు దానిలోనికి వచ్చెదరు ఆ కాలమున సీయోనులోనుండి ధర్మశాస్త్రము యెరూషలేములో నుండి యెహోవా వాక్కు బయలు వెళ్లును. జనములు గుంపులు గుంపులుగా వచ్చి -యాకోబు దేవుని మందిరమునకు యెహోవా పర్వతమునకు మనము వెళ్లుదము రండి ఆయన తన మార్గముల విషయమై మనకు బోధి ంచును మనము ఆయన త్రోవలలో నడుతము అని చెప్పుకొందురు. ఆయన మధ్యవర్తియై అన్యజనులకు న్యాయము తీర్చును అనేక జనములకు తీర్పు తీర్చును వారు తమ ఖడ్గములను నాగటి నక్కులుగాను తమ యీటెలను మచ్చు క**

**తృలుగాను సాగ గొట్టుదురు జనముమీదికి జనము ఖడ్గమెత్తక యుండును యుద్ధము చేయ నేర్చుకొనుట ఇక మానివేయు ను''. 2 వ వచనములో ఈ విధంగా ఉంది, " సమస్త జనులు ఆయనలోనికి వచ్చెదరు''.**

"ఉప్పు"ను గురించి మరొక లేఖన భాగం 2వ దినవృత్తాంతములు 25: 11 లో ఈ విధంగా ఉంది, **''అంతట అమజ్యా ధైర్యము తెచ్చుకొని తన జనులతో కూడా బయలుదేరి ఉప్పు పల్లపు స్థలమునకు పోయి శేయీరు వారిలో పదివేల మందిని హతము చేసెను''.** ఇక్కడ మరొక పదివేల మంది చంపబడి ఉప్పు లోయలో భద్రపరచబడ్డారు.

మనము ఈ అంశాన్ని ముగించుకునే ముందు నేను మరల ఒక విషయాన్ని మీ ముందుకు తీసుకురావడానికి ఇష్టపడుతున్నాను. 2 వ దినవృత్తాంతములు 13: 5 వ వచనము ఈ విధంగా చెప్తుంది , **''ఇశ్రాయేలు రాజ్యమును ఎల్లప్పుడును ఏలునట్లుగా ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవా దావీదుతోను అతని సంతతి వారితోను భంగము కాజాలని నిబంధన చేసి దానిని వారికిచ్చెనని మీరు తెలుసు కొందురు కదా?''** దావీదుతోను అతని సంతతివారితోను ఎల్లప్పుడును భంగము కాజాలని నిబంధన ఏ విధంగా చేసియున్నాడో, అదేవిధంగా మనతో కూడా ఆయన ఈ నిబంధన చేసియున్నాడు. దావీదు యుద్ధానికి వెళ్లిన ప్రతీసారి, , " నేను అతనిని విజయము కొరకు భద్రపరచాను'' అని ఆయన చెప్పాడు, ఆ విధంగానే ప్రధానులకు, అధికారులకు, ప్రస్తుత అంధకార సంబంధులగు లోక నాధులకు, ఆకాశమండల మందున్న దురాత్మల సమూహములకు వ్యతిరేకముగా అదృశ్యమైన వాటిని గురించి బోధించ డానికి దేవుడు భంగము కాజాలని నిబంధనతో మనలను పంపించినప్పుడెల్ల మనలను విజయములోనికి నడిపించి భద్రపరుస్తున్నాడు.

యుద్ధములోనికి వెళ్లుటకు ముందుగానే ఆయన మనకు విజయాన్ని కలిగిస్తున్నాడు. నేను ఏమి చెప్తున్నానో మీకు అర్ధం అవుతుందా?ఇవి మీ మనసులో ఉంచుకోండి, వీటి విషయమై అనుమానం రానీయకండి. ప్రభువు అతి భయంకరుడు!

దేవుని వాక్యములో ఉప్పుకు సంబంధించి ఈ క్రింది వాక్య భాగాలను కూడా మీ కొరకు చదవండి (ఇప్పటికే కొన్ని భాగాలను (మనం ధ్యానం చేశాం) 2 వ రాజులు 14: 7, 2 వ రాజులు 2: 20-21, యెహోషువ 3: 16, సంఖ్యాకాండము 34: 3, మత్తయి 5: 13, కొలస్సీ 4: 6, యెహెజ్కేలు 43:24, మరియు యిర్మియా 17: 6.

ఈ న్యూస్ లెటర్ మొదటిలో ప్రార్ధన కొరకు మా దగ్గరకు వచ్చిన ఒక యవ్వనస్తుడి గురించి చెప్పుకున్నాము (మొదటి భాగములో). అతడు చేసిన భయంకరమైన విషయాలను దేవుడు క్షమించి అతనిని భద్రపరచాడు, మరియు దేవుడు మాకు తెలియ చేసినది యేమనగా అతడు ఎక్కువ కాలము జీవించబోవడం లేదు. తరువాత దేవుడు మాకు చూపిస్తున్నాడు అతని జీవితం ఆ విధంగా తయారవ్వడానికి కారణం యేమిటి అనగా రాబోవు తరమువారిని నాశనం చేయడానికి చీకటి మరియు దుష్ట రాజ్యములు ప్రయత్నము చేయుచున్నవి. ఆ యవ్వనస్తుడికి పరిచర్య చేసిన తరువాత దేవుడు మమ్ములను ఆత్మతో నింపి డ్రగ్స్‌కు బానిస అయిన వారు, కొన్ని రకాల గుంపులు, మరియు అధికారులు ఉన్న కొన్ని కష్టమైన పట్టణాలలో పనిచేయడానికి తీసుకు వెళ్లాడు. ఇది కూడా చూడడానికి చాలా పెద్దగా అనిపించింది. కొంతమంది రక్షక భటులకు పరిచర్య చేయడానికి దేవుడు సహాయం చేశాడు మరియు దేవుని ప్రజలు వారికి

సహాయం చేయడం ద్వారా వారు ఎంత సంతోషంగా ఉన్నారో మేము చూడగలిగాము. అంతమాత్రమే కాకుండా దేవుడు ఆయన ఆత్మ ద్వారా చేసిన కార్యమును బట్టి ఏడున్నర సంవత్సరాలుగా కోమాలో ఉన్న టెన్నీసికి చెందిన ఒక రక్షక భటుడు కోమానుండి లేవడం జరిగింది. డాక్టర్లకు అర్ధం కాలేదు కాని వారు అన్నారు, ఇది అద్భుతము మాత్రమే అని.

ఒక శుక్రవారపు రాత్రి కూటము రోజున ఫ్లోరిడాలో మేము పరిచర్య చేస్తున్న ఒక అధికారి దగ్గరకు దేవుని ఆత్మ మమ్ములను తీసుకు వెళ్లడం జరిగింది. దేవుడు ఆ వ్యక్తికి అనేకమందిని హతమార్చే మాఫియా వాళ్లతో సంబంధము ఉంది అని దేవుడు చూపిస్తున్నాడు. తరువాత న్యూ ఓర్లీన్స్ లో హత్యకు గురియైన ఒక మహిళ దగ్గరకు దేవుని ఆత్మ మమ్ములను తీసుకువెళ్లడం జరిగింది. అవినీతి, డ్రగ్స్‌తో సంబంధము ఉన్న ఆమె అతి-క్రూరంగా చంపబడింది. ఈ బలత్కార మరణాలు జరగడానికి కారణం చీకటి రాజ్యము అని దేవుడు మాకు తెలియచేశాడు. ఈ చీకటి రాజ్యము వలనే జీవితాలు నాశనం చేయబడుతున్నాయి, కుటుంబాలు బాధించబడి నరకాన్ని అనుభవిస్తున్నాయి. దేవుడు ఏమి చేస్తున్నాడో దానిని బట్టి మేము ప్రోత్సాపరచ బడాలని ఆయన ఒక రోజు ఉదయాన స్పష్టం చేశాడు. క్రీస్తు మనసును మనము అనుమతించి ఆయన యేమి చేయాలని ఆశపడు చున్నాడో దానిని మన ద్వారా నెరవేర్చినప్పుడు ఆయన అత్యధికము గా సంతోషించే వాడుగా ఉన్నాడు!

యేసు - ‘‘నేనే మార్గము, సత్యము, జీవమునై యున్నాను’’ అని చెప్పియున్నాడు. “మీరు నా యందు ఉండి, నేను మీయందు ఉన్నప్పుడు, మనము తండ్రియందు ఏకమై ఉందుము, ఈ విధంగా ఉన్నప్పుడు మీరే మార్గము, సత్యము, జీవమునై యుందురు!’’ యేసుక్రీస్తు మనయందు ఉన్నాడు! తండ్రి మనయందు ఉన్నాడు! ఆయనలో మనము ఏకమై యున్నాము! ఇందునుబట్టి ఆయన సత్యము మీ ద్వారా ప్రజల యొద్దకు వెళుతంది! ఈ సత్యము వారి యొద్దకు వెళ్లి వారిని మేల్కొలుపుతంది! ఇది ప్రజలను సరిచేయడానికి, తీర్పునివ్వడానికి రెండు వైపుల కూడా పని జరిగిస్తుంది. ఈ సత్యము పాపము నుండి విడిపించి స్వంత్రునిగా చేస్తుంది!

ఆ రోజు ఉదయం దేవుడు నా యొద్దకు తీసుకు వచ్చిన విషయం చాలా బలమైనది, దానిని మీకు వివరించడం చాలా కష్టము. అయితే నేను మీకు ఒక విషయం మాత్రం చెప్పగలను. అది యేమిటి అంటే అది ఇంతకు ముందే నేను అనుభవించాను. నేను కేన్సర్‌తో చనిపోతున్న సమయంలో, అకస్మాత్తుగా ప్రభువు నన్ను దర్శించి ,నిముషాలలో నా జీవితంలో నేను చేసిన ప్రతి పాపమును నాకు చూపించడం జరిగింది.

ప్రజలకు తీర్పు తీర్చడానికి ప్రభువు వారిని దర్శించిన ప్రతి సారీ వారి జీవాతాల్లో వారు చేసిన తప్పిదాలు అన్నిటిని వారు గ్రహించడం జరుగుతంది. అయితే ప్రభువు కృప చేత ఆయన వాటన్నిటిని ఆయన కడిగివేయడం మొదలు పెడతాడు. ఆ విధంగా సత్యము వారిని విడిపిస్తుంది. ఈ సత్యము వారిని స్వతంత్రులుగా చేస్తుంది!

నేను యేమి చెప్తున్నానో మీకు అర్ధం అవుతుందా? దేవుని చేత భద్రపరచబడిన వారి విషయంలో, అలాగే శరీరంతో ఉన్న వారి విషయంలో కూడా ఈ విధంగా జరుగుతుంది. ఒక వ్యక్తి జీవితంలో ఉన్న అబద్దాన్ని దేవుడు దహించినప్పుడు ఆ వ్యక్తి దానినుండి విడిపించబడి స్వతంత్రుడై క్రీస్తు విశ్రాంతిలో ప్రవేశిస్తాడు.

చాలా మంది దేవుని సింహాసనాన్ని ప్రక్కన పెడుతున్నారు ( త్రోసివేయడానికి ప్రయత్నిస్తున్నారు). ‘‘ఇది

ఎప్పుడో జరిగే విషయం '' ( భౌష్యత్‌కాలము) అంటున్నారు.

రోమా 14:10 లో ఈ విధంగా ఉంది, **"మనమందరము దేవుని న్యాయపీఠము ఎదుట నిలుతు ము''.** ప్రతి ఒక్కరు దేవుని సింహాసనము యెదుట నిలువబడ వలసి ఉంది, నిజానికి దేవుని తీర్పు ఇప్పుడు ఈ భూమి మీద ఉంది! దేవుడు ఇప్పుడు ఇక్కడ ఉన్నాడు. దవళమైన ఆ మహా సింహాసనము దేవుడే! సముద్రములో నుండి మృతులు దేవుని యొద్దకు ఈ దినమే తీసుకు రాబడుతున్నారు. వారికి ఈ దినవే తీర్పు తీర్చబడుతుంది! గ్రంధాలు విప్పినప్పుడు వారి జీవితాలు వారి యెదుట కనిపించబోతున్నాయి!

యోహాను వ్రాసిన ప్రకటన గ్రంధము 20: 11-15 (యాంప్లిఫైడ్ బైబిలు) **"మరియు ధవళమైన మహా సింహాసనమును దాని యందు ఆసీనుడైయున్న యొకని ని చూచితిని; భూమ్యాకాశములు ఆయన సముఖమునుండి పారిపోయెను; వాటికి నిలువ చోటు కనబడకపోయెను. మరియు గొప్ప వారేమి కొద్ది వారేమి మృతులైన వారందరు ఆ సింహాసనము ఎదుట నిలువ బడి యుండుట నేను( కూడా) చూచితిని. అప్పుడు గ్రంథము లు(జీవితాలు) విప్పబడెను; మరియు జీవ గ్రంధమును (యేసుక్రీస్తు) వేరొక గ్రంథము విప్పబడెను; ఆ గ్రంధముల యందు వ్రాయబడియున్న వాటిని బట్టి తమ క్రియల చొప్పున(వారి జీవిత విధాన మంతటిలో వారి పనులు, వారి ఉద్దేశ్యాలు, వారి ప్రయత్నాలు)** (మరొక మాటలో వారి ఆలో చనలన్నిటిని) **మృతులు తీర్పు పొందిరి (సరిచేయబడిరి). సము ద్రము**(మనుష్యవర్గము) **తనలో ఉన్న మృతులను అప్పగించెను;**(దేవుని నీతి అనగా సంతోషము, సమాధానము పోగొట్టుకుని, వారి మనసుల్లో నరకాన్ని సృష్టించుకుని ఆత్మీయంగా మరణమైన వారు) **మరణమును పాతాళలోకమును వాటి వశమున నున్న మృతుల నప్పగించెను; వారిలో ప్రతివాడు తన క్రియల చొప్పున తీర్పు పొందెను. మరణమును మృతుల లోకమును** (శారీరక మనసు దేవునికి విరుద్ధమైనది, ఇది దేవుని విషయాలను అంగీకరి ంచదు, మరియు దేవుని నుండి మానవు ని వేరు చేస్తుంది. **అగ్నిగుండములో పడవేయ బడెను;**( అగ్నియైయున్న దేవుడే దహించి వేస్తాడు). **ఈ అగ్ని గుండము రెండవ మరణము. ఎవని పేరైనను జీవ గ్రంధమందు వ్రాయబడినట్టు కనబడని యెడల** (ఎవరైతే ఇంకా క్రీస్తుకు నమస్కరి ంచడానికి సిద్ధపడలేదో) **వాడు అగ్ని గుండములో పడవేయ బడెను''.** (వారు శుద్ధి చేయబడ టానికి అప్పగించబడి, వారి కొరకు దేవుడు మరొక దినాన్ని సిద్ధపరుస్తాడు''.) ఈ దినాలలో జరుగుచున్నది ఇదే!

**"తాను మృతులకును సజీవులకును ప్రభువై యుండుటకు ఇందు నిమిత్తమే గదా క్రీస్తు చనిపోయి మరల బ్రతికెను. అయితే నీవు నీ సహోదరునికి తీర్పు తీర్చనేల? నీ సహోదరు ని నిరాకరింవనేల? మన మందరము దేవుని న్యాయ పీఠము ఎదుట నిలుతుము. నా తోడు, ప్రతి మోకాలును నా యెదుట వంగును, ప్రతి నాలుకయు దేవుని స్తుతించు ను అని ప్రభువు చెప్పుచు న్నాడు అని వ్రాయబడి యున్నది గనుక మనలో ప్రతివాడును తన్ను గురించి దేవునికి లెక్క యొప్పగిం పవలెను. కాగా మనమికమీ దట ఒకనికొకడు తీర్పు తీర్చకుందము. ఇది యుగాక, సహోదరునికి అడ్డమైనను ఆటంకమైనను కలుగజేయ కుందుమని మీరు నిశ్చయి ంచు కొనుడి''.**(రోమా 14: 9-13)